విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 05 డిసెంబర్ 2024 8 పేజీలు

చెంగాళమ్మను దర్శించుకున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని బుధవారం ఇస్రో చైర్మన్ సోమనాథ్ దర్శించి పూజలు చేశారు. PSLV –జ59 రాకెట్ ప్రయోగం విజయ వంతం కావాలని కోరుకుంటూ ఇస్రో చైర్మన్ చెంగాళమ్మ కు పూజలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ సహాయక కమిషనర్ ప్రస న్న లక్ష్మి ఆలయ మర్యాదలు అందజేశారు. ఇస్రో చైర్మన్ తో పాటు గ్రూప్ మేనేజర్ గోపి కృష్ణ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఇవ రో చైర్మన్ సోమనాద్ మాట్లాడుతూ ఇస్రో ప్రయోగించి ఉన్న ఆదిత్య వంటి ఉపగ్ర హాన్ని ఈ రోజు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ కోసం ప్రోబా – 3 ఉపగ్ర హం ప్రయోగిస్తున్నట్లు ,వచ్చే ఏడాది మొదటిలో మానవ రహిత గగన్ యాన్ మిషన్ ప్రయోగం ఉంటుందని ఇందులో రోబోను పెట్టి పంపను న్నట్లు ఆయన తెలియజేసారు.

పిఎస్ఎల్వి-సి59 రాకెట్ ప్రయోగం వాయిదా

షార్ శ్రీహరికోట నుంచి బుధవారం సాయంత్రం 4:08 నిమిషాలకు ప్రయోగించాల్సిన పిఎస్ఎల్వి-సి59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. ప్రోబో-3 ఉపగ్రహంలో సాంకేతిక లోపాన్ని యూరోపియన్ శాస్త్రవేత్తలు గుర్తించారు.

వార్త మెయిన్‌లో

డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి

ఖాళీ పోస్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలి : ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర

తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులపై శ్వేత పత్రం విడుదల చేయాలని నిరుద్యోగ సమస్యపై రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర డిమాండ్ చేశారు. స్థానిక తిరుపతి బైరాగిపట్టెడలోని పిల్లపాలెం వాసుదేవ రెడ్డి గ్రంథాలయంలో భవన్ ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ అఫీస్ బేరర్‌ల సమావేశం నిర్వహించారు.

వార్త మెయిన్‌లో

తహశీల్దార్లు చిత్తశుద్ధితో పనిచేయాలి

రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లాలో రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించేందుకు తహశీల్దార్లు అందరూ తగు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మనసు పెట్టి పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నుండి ఆర్డిఓ లు తహశీల్దార్లతో ఈ నెల 6 నుండి 2025 జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాదరితో కలసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధిక

2

రెడ్ క్రాస్ సంస్థ సేవలో

భాగస్వామ్యం కావాలి

– జిల్లా జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర- చిత్తూరు : రెడ్ క్రాస్ సంస్థ సేవలో యువత భాగస్వామ్యం అవశ్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ , రెడ్ క్రాస్ సొసైటి చైర్ పర్సన్ జి. విద్యాదరి పేర్కొన్నారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జూనియర్ , యువజన రెడ్ క్రాస్ ప్రథమ కార్యవర్గ సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్ష తన జరిగినది.ఈ సందర్భంగా జే సి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటి ద్వారా రక్తదాన శిబిరాలతో పాటు, అత్యవసర వైద్య సేవలకు సహాయం చేసేలా యువతీ యువకులను

2

అదాని అవినీతిపై 9, 10 తేదీల్లో దేశవ్యాప్త నిరసన

– సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర – తిరుపతి: మన రాష్ట్రంలో అదాని అవినీతి కుంభకోణపై సమగ్ర విచారణ జరపాలని గత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఆదానితో చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని డిసెంబర్ 9, 10 తేదీల్లో దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో పదానితో చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అదానిని తక్షణమే అరెస్టు చేయాలని అదే విధంగా ఈ అవినీతి సర్వంలో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమెరికాలోని న్యూయార్క్ ఈస్టన్ డిస్ట్రిక్ట్ కోర్టులో ఆదానిపై అవినీతి కేసు నమోదు అయిందని, విద్యుత్ ఒప్పందాల కోసం దాదాపు రూ 2100 కోట్లు మన దేశంలోని నాలుగు రాష్ట్రాలలో ఆదాని లంచాలుగా ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయని అందులో ప్రధానంగా 1750 కోట్లు మన రాష్ట్రంలోనే గత ప్రభుత్వ హయాంలో మూడుపులుగా ముట్ట చెప్పినట్లు తెలుస్తోందని అన్నారు. దీని ఫలితంగా 25 సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రజలపై లక్షల కోట్ల రూపాయలు మేరా విద్యుత్ ఛార్జీల భారం మోపబడుతుందని తెలియజేశారు. అదాని గ్రూపు కంపెనీల అవినీతి తప్పిదాలు క్రోని క్యాపిటలిజాన్ని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్ర పై దర్యాప్తు చేయాలని, అందుకోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని, మణిపూర్ హింసాత్మక పరిస్థితులపై పార్లమెంటులో చర్చ జరపాలని, సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టం (పిఎఫ్ఎస్పిఎ) ఉపసంహరించాలని, అధిక ధరలను అరికట్టాలని, నిరుద్యోగం నిర్మూలించాలని డిమాండ్ చేస్తూ, జిడిపి తగ్గిపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ నెల 9 .10వ తేదీన దేశ వ్యాప్తంగా 'డిమాండ్స్ డే' గా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ జాతీయ సమితి పిలుపునిచ్చిందని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

భాగస్వామ్యం కావాలి

(మొదటి పేజీ తరువాయి) చైతన్య పరచేలా కార్యాచరణ రూపొం దించాలన్నారు. ఆరోగ్యం, పరిశుభ్రత, విపత్తు నిర్వ హణ, రహదారి భద్రత వంటి అంశాల పై వ్యాసర చనాలు, ప్రసంగాలు, ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. విద్యా సంస్థల లోని విద్యార్థులను రెడ్ క్రాస్ సొసైటి లో చేర్పించేలా చర్యలు చేపట్టాల న్నారు. వైద్య సిబ్బంది సహకారం తో వైద్య ఆరోగ్య శిబిరాలు పరీక్షలు నిర్వహించాలన్నారు. చిన్న వయ సులోనే యువత లో మానవతా విలువలు, సామాజిక సేవాతత్పరత పెంపొందించేలా, సమాజానికి అవసరమైన సమయం లో తక్షణ సేవలు అందించే క్రమ శిక్షణ కలిగిన యువ శక్తిని నిర్మించడం ప్రధాన ధ్యేయంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ డా.ప్రభావతీ దేవి, డిఈఓ వరలక్ష్మి, జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి సహదేవ నాయుడు, పీ.వీ.కే.ఎన్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ జీవనజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి) ప్రాధాన్యతనిస్తూ ఈ నెల 6వ తేదీ నుండి 2025 జనవరి 8వ తేదీ వరకూ రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే ప్రాథమిక ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. ప్రతి గ్రామానికి సదస్సుల సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్ మరియు సెక్షన్ 22 కు సంబంధించిన భూఆక్రమణ సమస్యలతో ప్రభావితమైన వారి నుండి ముందస్తు సమాచారంతో వినతులను స్వీకరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ సంబంధిత పోర్టల్ లోకి అప్ లోడ్ చేయాలని, షెడ్యూల్ ప్రకారం, రెవెన్యూ సదస్సులు ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రెవెన్యూ గ్రామంలో నిర్దేశించిన ప్రదేశంలో నిర్వహించాలని, ఈ అంశం పై సంబంధిత గ్రామస్తులకు ముందస్తుగా సమాచారం అందివ్వాలన్నారు. ఈ సదస్సులకు ప్రజా ప్రతినిధులకు, సంబంధిత అధికారులకు సమాచారం అందివ్వాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులకు జాయింట్ కలెక్టర్‌ను సమన్వయకర్తగా ఉంటారని ప్రతి తహశీల్దార్ మండల పరిధిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించే స్థలం తేదీ తో కూడిన షెడ్యూల్ ను టాం-టాం ద్వారా కరపత్రాలుగా ముద్రించి ప్రజలకు పంపిణీ చేసి విస్తృత అవగాహన కలిగేలా ప్రచారం చేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం, పాఠశాల, గ్రామ సంస్థ కార్యాలయం, ఐకెపి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి ముఖ్యమైన ప్రదేశాల్లో రెవెన్యూ సదస్సులకు సంబంధించిన షెడ్యూల్ ను ప్రదర్శించాలని తెలిపారు. తహసీల్దార్, రెవెన్యూఇన్స్పెక్టర్, సంబంధిత గ్రామాల వి.ఆర్.ఓ ,మండల సర్వేయర్,రిజిస్ట్రేషన్ శాఖప్రతినిధి ,అవసరమైన చోట్ల అటవీ,దేవాదాయ శాఖ,వక్ఫ్ బోర్డు సిబ్బందితో కూడిన ఈ అధికార బృందాలు రెవెన్యూ సదస్సుల్లో పాల్గొంటారని తెలిపారు. రెవెన్యూ సదస్సులో అందే ప్రతి అర్జీకి రసీదు అందజేయాలని ఆదేశించారు. నోడల్ అధికారిగా ఉన్న జిల్లా స్థాయి అధికారులు, ఆర్ డి ఓ లు రెవెన్యూ సదస్సుల నిర్వహణను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డిఆర్ఓ మోహన్ కుమార్, చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగరి ఆర్డిఓ లు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

ప్రకటన

చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలం కే లక్ష్మీరెడ్డిపల్లి విలేజ్ కొట్రకోన పోస్ట్ గ్రామ లెక్కదాకల సర్వేనెంబర్ 304/1ఈ లో 40 సెంట్లు భూమి గొంది మల్లెం కొండమ నాయుడు 21-02-1987 న గొంది కార్తవరాయ చౌదరికి గిఫ్ట్ డీడ్ వ్రాసి ఇవ్వబడినది. దాని ఒరిజినల్ దస్తావేజు పోయినది కనుక సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినచో మాకు వెంటనే తెలియజేయవలసిందిగా కోరుతున్నాము

షెడ్యూలు: చిత్తూరు జిల్లా , చిత్తూరు రూరల్ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, గంగాధర నెల్లూరు మండలం లక్ష్మీరెడ్డిపల్లి గ్రామము కొట్రకోన గ్రామ లెక్కదాకల సర్వేనెంబర్ 304/1ఈ 40 సెంట్లు భూమి.

జె.యశోద వర్మ
అడ్వకేట్ డోర్ నెంబర్ 19-7-98/బి ,
యాదవ కాలనీ, ఆర్.సి.రోడ్, తిరుపతి
సెల్: 7036024444

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (పశ్చిమ), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం.: U65922MH2005PLC272501

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్** అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు, **రుణగ్రహీత శ్రీ/శ్రీమతి ఓబిల్ రెడ్డి డి (రుణగ్రహీత), శ్రీ/శ్రీమతి అనురాధ డి (సహ-రుణ గ్రహీత),** లకు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా అకౌంట్ నంబరు **LP0000000011449** లో బకాయిన పడిన మొత్తం **23-మే-24** నాటికి **రూ.1690521/- (పదహారు లక్షల తొంభై వేల ఐదువందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే)** లను దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటితో చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ **24-మే-24** న డిమాండ్ నోటీసులు జారీ చేయ డమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనలతో చదివే సెక్షన్ 13(4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **29, నవంబరు 2024** న లాంఛనప్రాయంగా స్వాధీన చేసుకున్నట్లు రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూ ఇవ్వడమైనది.

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని, ఈ ఆస్తితో ఏవైనా లావాదేవీలు **రూ.1690521/- (పదహారు లక్షల తొంభై వేల ఐదువందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైన వాటి కొరకు **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (తిరుపతి బ్రాంచ్)** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత. హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిర ఆస్తి యొక్క వివరాలు

సర్వే నం.285, డి.నం.1-3, (పన్ను), అసెస్‌మెంట్ నం.47, గుర్రమ్మకొండ నుండి గాలివీడు రోడ్డు కుడి పక్క , ఆయిల్ మిల్ మరియు రైస్ మిల్లు దగ్గర, సిద్ధవరం గ్రామం & పంచాయతీ, కెజిబివి స్కూల్ దగ్గర, ఆంధ్రప్రదేశ్-517305, మొత్తం 1610 చదరపు అడుగులు లేదా 178.9 చదరపు గజాలు లేదా 149.730 చదరపు మీటర్ల ఖాళీ స్థలం.

తేదీ: 05.12.2024
ప్రదేశము: తిరుపతి

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

7న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్

జిల్లావ్యాప్తంగా చురుగ్గా ఏర్పాట్లు

- సమగ్ర ప్రగతి పత్రం అందజేతకు శ్రీకారం

విశాలాంధ్ర-తిరుపతి : 'పిల్లలు ఏం చదువుతున్నారు...? ఎలా చదువుతున్నారు..? ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు..? ఎన్ని మార్కులొస్తున్నాయో....?!.' ఇలాంటి సందేహాలు ప్రతి తల్లి, తండ్రిని తొలిచేస్తుంటాయి. ఆ విషయాలు తెలియాలంటే... విద్యార్థుల చదువు, ప్రతిభ గురించి తెలియజేసే ప్రోగ్రెస్ కార్డులు ఉండాల్సిందే. ఆ మాట ఇన్నాళ్లూ ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో మాత్రమే వినిపించేది. ఇక ప్రభుత్వ స్కూళ్లలో కూడా ప్రోగ్రెస్ కార్డు కనపడనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యా ర్థుల తల్లిదండ్రులకు కూడా ప్రోగ్రెస్ కార్డు అందనుంది. హోలి స్టిక్ ప్రోగ్రెస్ రిపోర్ట్ పేరుతో విద్యార్థులకు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ అపురూప వేడుకను 'మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్' పేరుతో ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్నారు.జిల్లాలో 2,322 పాఠశాలల్లో.తిరుపతి జిల్లా వ్యాప్తంగా 2,322 పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించనున్నారు. ఈ వేడుకలను పండుగలా నిర్వహించేందుకు విద్యాశాఖ. సిద్ధమైంది. జిల్లా వ్యాప్తంగా ప్రతి స్కూలును ముస్తాబు చేసి వేడుకగా చేయాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఇందుకోసం ప్రభుత్వం రూ.42. లక్షల నిధులు విడుదల చేసింది. దీంతో సమగ్రశిక్ష ప్రాజెక్టు అధికారులు జిల్లాలోని 34 మండలాల ఎంఈవోలకు ఆ నిధులు విడుదల చేశారు. అన్ని స్కూళ్లలో వేడుక నిర్వహణకు డిప్యూటీ డీఈవోలు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యా యులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. 1.56 లక్షల మందికి ప్రోగ్రెస్ కార్డులు తిరుపతి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందించనున్నారు. 2,322 స్కూళ్లలో 1.56 లక్షల మందికి హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందించనున్నారు. ఈ నెల 7న నిర్వహించే వేడుకలకు రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను ఆహ్వానిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి తరగతి గదుల్లో వాళ్లను కూర్చోబెట్టి... వారి పిల్లలు స్కూళ్లలో చదువుతున్న తీరు వచ్చిన మార్కులు, విద్యార్థుల ప్రతిభపై హోలిస్టిక్ కార్డులు అందిందో ఉపాధ్యాయుల క్షుణ్ణంగా వివరించనున్నారు. సమాజ భాగస్వామ్యం ఉన్నప్పుడే...సమాజ భాగస్వామ్యం ఉన్నప్పుడే ఏ రంగమైనా అభివృద్ధి చెందుతుందని బలంగా విశ్వసించే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యాభివృద్ధిలో కూడా సమాజం కీలక భాగస్వామి కావాలన్నదే వారి ప్రధాన ఆకాంక్ష. పేదరికంలేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా విద్యారంగంలో వస్తున్న అనేక -సంస్కరణలను పరిశీలించిన ప్రభుత్వం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల మధ్య సంబంధాలను బలపరచడం ద్వారా మన ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసి... 2047 ఏడాది నాటికి వికసిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని సంకల్పించారు. ఇందులో భాగంగానే పేరెంట్ టీచర్స్ మీటింగ్ (పిటియం) ని దేశంలోనే ఆదర్శవంతంగా నిర్వహించాలని సంకల్పించారు. కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ జి.సురేష్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో సమావేశంప్రతి పాఠశాలలోనూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించాలని విద్యా శాఖ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. జిల్లా వ్యాప్తంగా 2,322 స్కూళ్లలో మెగా పీటీఎం నిర్వహించబో తున్నాం. ఇప్పటికే రూ. 12 లక్షలు ఎంఈవోలకు విడుదల చేశాం. ఇప్పటి వరకూ ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల విద్యార్థులకే ఈ కార్డులు అందుతు న్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఇప్పుడు సర్కారీ స్కూళ్ల విద్యార్థులకు ఆ కార్డులు అందనున్నాయి. ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులకు పిల్లల చదువుపై జవాబుదారీతనం పెంచడమే ఈ వేడుక వెనుక ఉన్నముఖ్య ధ్యేయం.-కేవీఎన్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి, తిరుపతి.ధృడమైన బంధం పెంచడానికే..ఈ సమావేశం తల్లిదం డ్రులు, ఉపాధ్యాయుల మధ్య ధృఢమైన బంధం పెంచడానికి ఉపయోగపడుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యాపరంగా, ప్రవర్తనా పరంగా ఏ స్థాయిలో ఉన్నారో... సమాజ అంశాల పట్ల ఎలాంటి అవగాహనా కలిగి ఉన్నారో తెలుసుకోవడంతో పాటు, అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. విద్యార్థుల ప్రయోజనాలకోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నుంచి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారో...? అదేవిధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నుంచి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారో పరస్పరం తెలుసుకునేందుకు ఇది ఒక మంచి వేదికన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ఏరియా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రి లో మౌలిక వసతులు కల్పించి, రోగులకు మెరుగైన సేవలు అందించాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు అన్ని ఏరియా, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల ఆసుపత్రి లో వైద్య సదుపాయాల కల్పన పై డి సి హెచ్ ఎస్ ఆనంద మూర్తి సూపరింటెండెంట్ల, మెడికల్ ఆఫీసర్లు తో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆసుపత్రి లో మౌలిక వసతులు కల్పించి, రోగులకు మెరుగైన సేవలు అందించాలి అని అన్నారు. ప్రతిరోజు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి పేషెంట్లు రావడం జరుగుతుందని, వారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా వైద్య సేవలు అందించాలని తెలిపారు. త్రాగునీటి వసతి, ఆక్సిజన్ సరఫరా, జనరేటర్, అదనపు గదులు వంటి సదుపాయాల కొరత లేకుండా పనులు పూర్తి చేయాలని తెలిపారు. రోగులకు చికిత్స నిమిత్తం వైద్యపరికరాలు, వైద్య సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు.

పుత్తూరు షాది మహల్ కు కొత్త పాలకమండలి

విశాలాంధ్ర పుత్తూరు : పుత్తూరు షాది మహల్ కు కొత్త పాలకమండలిని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు పుత్తూరు మున్సిపాలిటీ ఎన్టీవో కాలనీలోని ఈద్గా మసీద్ దగ్గర గల షాదీ మహల్ కు కొత్త కమిటీ ఏర్పాటు చేశారు. షాది మహల్ కు కొత్తగా ఏర్పడిన పాలకమండలికి నియామక పత్రాన్ని పాలక మండలి సభ్యులకు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడిన సభ్యులు మాట్లాడుతూ ఈ పాలకమండలి నియామక పత్రాన్ని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ చేతులమీదుగా తీసుకోవడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. అలాగే షాదీ మహల్ అభివృద్ధి కొరకు మా కమిటీ సభ్యులు మొత్తం అహర్నిశలు కష్టపడి పని చేస్తామని చెప్పారు. అదే విధంగా తమ కమిటీని నియమించిన ఒదుకు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కి ధన్యవాదాలు.తెలియజేసుకుంటున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్ మహమ్మద్ గౌస్ ఎస్ హమీద్ భాషా , ఎదుల్లా హుస్సేన్ , మహమ్మద్ షఫీ , అఫీజా భాను , రఫీ అహ్మద్ శబ్బర్ యూనిస్ నజీర్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్ర నిర్వహణ వున్న హోటళ్ళకు

రూ. 3,200 జరిమానా

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పురపాలక సంఘ కమిషనర్ మంజునాథ్ గౌడ ఆదేశాల మేరకు నగర పరిధిలోని హోటళ్లలో ప్రజారోగ్య శాఖ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. నిల్వ ఆహార పదార్థాలు, అపరిశుభ్ర నిర్వహణ కలిగిన హోటళ్లు అయిన లియో హోటల్ కు 800 రూపాయలు, అన్నపూర్ణ హోటల్ కు 200, శ్రీ లక్ష్మి హోటల్ కు 200, కేక్ డాట్ కం కు 500, రంజాన్ రెస్టారెంట్ కు వెయ్యి రూపాయలు, మా రెస్టారెంట్ కు 500 రూపాయలు జరిమానా విధించారు. ఈ తనిఖీలు పురపాలక సంఘ అధికారి శ్రీనివాస్ బాబు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఇంచార్జ్ మునస్వామి, పారిశుద్ధ్య, పర్యావరణ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో తెలంగాణ అధికారులు

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం తెలంగాణకు చెందిన హిందుస్తాన్ పెట్రోలియం లిమిటెడ్ అధికారి అభయ్ కాంబ్లే, హైదరాబాదు డిప్యూటీ కలెక్టరు నారాయణరావు కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు వీరికి ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు డివిజన్ పరిధిలోని విద్యుత్ సిబ్బందితో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే సునీల్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడు తూ.. .గ్రామాలలో విద్యుత్ లైన్లు ఇళ్లపైన వెళుతున్నాయని,అలాగే కొన్ని గ్రామాలలో లైన్లు ఇబ్బందికరంగా ఉన్నాయని తెలిపారు. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని తెలిపారు.నియోజకవర్గంలో రైతులు ఇపుడిపుడే వరి నాట్లు వేస్తున్నారు. కొంత మంది రైతులు ట్రాన్సఫర్మర్ లేక ఇబ్బంది లు పడుతున్నారన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా వారికి ట్రాన్సఫర్మర్ లు అందించాలని తెలిపారు. రైతుల సాగుకు విద్యుత్ అంతరాయం లేకుండా అందించే లా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

రామాపురం చెరువుకు గండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలంలోని రామాపురం చెరువుకు బుధవారం వేకువ జామున 3 గంటల సమయంలో గండి పడింది. ఫెంగల్ తుఫాను ప్రభావంతో తూర్పు మండలాల్లో భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. ఈ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. శ్రీకాళహస్తి మండలంలో పలు చెరువులు నిండిపోయాయి. రామాపురం చెరువు కూడా ఈ వర్షాలకు నిండి పోయింది. ఎగువ ప్రాంతం నుంచి వర్షపు నీరు ఎక్కువగా రావడంతో రామాపురం చెరువుకు గండి పడింది. స్థానికుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న నీటిపారుదల శాఖ ఎస్ఈ మదనగోపాల్ తమ సిబ్బందితో రామాపురం చెరువు వద్దకు వెళ్లారు. చెరువులోని వృథాగా పోకుండా రింగ్ బండ ఏర్పాటు చేయించారు. కాగా నారాయణవనం మండలంలో సింగరాయపేట చెరువుకు కూడా గండి పడినట్లు ఎస్ఈ మదనగోపాల్ చెప్పారు. అక్కడ కూడా నీరు వృథాగా పోకుండా రింగ్ బండ ఏర్పాటు చేయించామన్నారు.

పశువుల షెడ్ల పరిశీలన

విశాలాంధ్ర-చిల్లకూరు: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీపథకం ద్వారా మండలానికి 20 పశు వుల షెడ్లు మంజూరు చేయడం జరిగింది అని డ్వామా పిడి శ్రీనివాసప్రసాద్ బుధవారం తెలిపారు. పారిచెర్లవారిపాలెం గ్రామంలో నిర్మాణం జరుగుతున్న షెడ్ ను పరిశీలించారు. ఒక షెడ్ నిర్మాణం చేసేందుకు 2 లక్షల 30 వేల రూపాయలు అందచేస్తున్నామని, ఇందులో పది శాతం లబ్ధిదారుడు అంటే 23 వేలు పెట్టుబడి కాగా మిగిలిన 2 లక్షల 7వేల రూపాయలు సబ్సిడీగా లభిస్తుందన్నారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఏపివో గిరి, ఉపాధి క్షేత్ర సహాయకుడు, లబ్ధిదారుడు తదితరులు ఉన్నారు.

నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష

విశాలాంధ్ర-తడ : మండల పరిధిలోని అక్కంపేట మోడరన్ పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం నేషనల్ అచీవ్ మెంట్ సర్వే పరీక్ష నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి మల్లికార్జున్ రావు తెలిపారు. అక్కంపేట మోడరన్ పాఠశాల నందు 6 తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షను విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను అంచనా వేయడానికి మరియు అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడానికి, గుణాత్మక విద్యను అందించడానికి ఉపయోగపడుతుందని ఆయన వెల్లడించారు. ఈ పరీక్షలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాసన ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలను అంచనా వేసేందుకు నేషనల్ అచీవ్మెంట్ సర్వే నాస్ పేరుతో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా అబ్జర్వర్ గా లోకేష్ , ఎంఈఓ పూర్ణచంద్రరావు పాఠశాల ప్రిన్సిపాల్ సౌజన్య ఈ పరీక్షలను నిర్వహించారు. హెూలిస్టిక్స్ ప్రోగ్రెస్ మెగా పేరెంట్స్ మీటింగ్ ను విజయవంతం చేయాలి : ఎంఈఓ ఈనెల ఏడవ తేదీ శనివారం తడ మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో జరిగే హెూలిస్టిక్స్ ప్రోగ్రెస్ మెగా పేరెంట్స్ మీటింగ్ ను ప్రతి ఒక్క పాఠశాల ఘనంగా నిర్వహించాలని తడ మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జు నరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు ప్రతి పాఠశాలలో ఈ మెగా పేరెంట్స్ మీటింగ్ ను నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రోగ్రెస్ రిపోర్టులను అందజేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాల దిగ్విజయంగా నిర్వహించాలన్నారు

సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో ఉండటం అభినందనీయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: క్రియాశీలక సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే శ్రీకాళహస్తి అగ్రస్థానంలో ఉండటం అభినందనీయమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ అన్నారు. తిరుపతిలో బుధవారం బీజేపీ జిల్లా సంఘటన్ పర్వ్ సమా వేశం జరిగింది. ఈ సమావేశానికి కోలా ఆనంద్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రాథమిక సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలో శ్రీకాళహస్తి అసెంబ్లీకి మూడవ స్థానం లభిం చిందన్నారు. గతంలో 25 వేలు సభ్యత్వాలు ఉండగా...ప్రస్తుతం 50,550 సభ్యత్వాలు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండ్రిగ ఉమ, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, కొండేటి గోపాల్, కండ్రిగ యతీంద్ర రెడ్డి, మోదుగుల నాగరాజు, మునిరాజా, సురా బిందుకుమార్, సిద్ధూ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బ్లూమింగ్ బడ్స్‌లో పరాక్ రాష్ట్రీయ సర్వేక్షణ సర్వే

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరిలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో బుధవారం 6వ తరగతి విద్యార్థులకు పరాక్రయ సర్వేక్షణ సర్వే -2024 నిర్వ హించారు. మండల విద్యాశాఖాధికారి-2 కె.భాస్కర్ బాబు నోడల్ ఆఫీసర్ గా వ్యవహరించారు. చంద్రగిరి మండల విద్యాశాఖాధికారి-1, లలిత కుమారి పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ గా శారద,అబ్జర్వర్ గా అనుప్రియ వ్యవహరించారు. ఇందులో పాఠశాల కరెస్పాండెంట్ డా.బి.హితేంద్రనాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాపు సంఘం సత్యవేడు నియోజవర్గ అధ్యక్షులుగా బెల్ట్ రమేష్ నియామకం

విశాలాంధ్ర-సత్యవేడు: నియోజకవర్గ జాతీయ కాపు సంఘం అధ్యక్షులుగా సత్యవేడు పట్టణం దలవాయి అగ్ర హారం గ్రామానికి చెందిన బెల్ట్ రమేష్ నియమితుల య్యా రు. ఈ మేరకు జాతీయ కాపు సంఘం వ్యవస్థాపకులు, అధ్యక్షుడు కర్ణ మురళీకృష్ణ ఉత్తరువు జారీ చేశారు. కాపు సంఘం సత్యవేడు నియోజకవర్గ అధ్యక్షుడు గా నియమి తులైన రమేషు ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజక వర్గంలో కాపు కులస్తుల ఆర్థిక,సామాజిక, రాజకీయ ఎదుగుదలకు కృషి చేస్తామన్నారు. దీంతోపాటు కాపు సగం బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకుంటాను అన్నారు. ఇదేగాక నియోజకవర్గంలో అన్ని మండలాల్లో క్షేత్రస్థాయిలో ప్రకటించి కాపు కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడుగా తనను నియమించి గురుతర బాధ్యతలు అప్పగించిన జాతీయ కాపు సంఘం వ్యవస్థాపకులు కర్ణ మురళి కృష్ణకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

ఘనంగా ఎన్ ఎక్స్‌కార్నర్ ప్రారంభం

విశాలాంధ్ర - చంద్రగిరి: స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చంద్రగిరి బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా ఎన్ ఎక్స్‌కా ర్నర్ ల్యాబ్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి లలిత కుమారి మాట్లా డుతూ చంద్రగిరి లోని ఉన్నత పాఠశాలలో ఈ ల్యాబ్ ప్రారంభో త్సవం చేయడం చాలా ఆనందంగా ఉందని, గత రెండు సంవత్సరాలనుండి షెల్ ఇండియా సహకారం తో స్మైల్ ఫౌండేషన్ వాళ్ళు తిరుపతి జిల్లాలోని 38 పాఠశాలలకి ఐక్యరాజ్య సమితి ప్రతిపాదించిన ప్రాపంచిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కల్పిస్తూ స్టెమ్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తద్వారా విద్యార్థులకి సైన్స్ ప్రాజెక్ట్ పై అవగాహన పెరిగి నూతన ఆలోచనా విధానాలతో కొత్తగా ప్రాజెక్ట్ తయారుచేస్తూ భవిష్యత్ తరాలకి అవసరమైన సదుపాయాలను ఎలా అందించాలో తెలుసుకోగలుగు తున్నారని, కొత్తగా ఒక్కొక్క పాఠశాలకి 2 లక్షల విలువ చేసే స్మార్ట్ టి.వి ,లాప్ టాప్, ఇన్వర్టర్, సైన్స్ ప్రాజెక్ట్ మెటీరియల్, కార్నర్ పెయింటింగ్ ఈ ల్యాబ్ తిరుపతి జిల్లాలోని 10 పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగింది అని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ షెల్ మరియు స్మైల్ ఫౌండేషన్ ఇలాంటి మరెన్నో సహకారాలు తమ పాఠశాల విద్యార్థులకు అందించాలని కోరుతూ వారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్ర మానికి స్మైల్ ఫౌండేషన్ ప్రతినిధి లోకేశ్వరి మరియు రఫీ మాట్లా డుతూ ఈ కార్యక్రమం ఈరోజు ఇంత విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతూ, ఇలాంటి సహాయ సహకారాలతో ముం దుకు వెళ్తూ మరిన్ని విజయాలు అందుకుందామని ఆశభావం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యా యులు, సిబ్బంది, పాఠశాల కార్యనిర్వాహణ కమిటీ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, స్మైల్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చంద్రబాబుతో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యేలు భేటీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో బుధవారం శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీ నాయుడు, సత్రవాడ మునిరామయ్య అమరావతిలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు... శ్రీకాళహస్తి నియోజకవర్గానికి సంబంధించి పలు అంశాలపై వారు చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని వారు ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. అదేవిధంగా టీడీపీ కోసం పనిచేస్తున్న నాయకులకు కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు. కాగా టీడీపీ యువ నాయకుడు సత్రవాడ ప్రవీణ్ కుమార్ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు.

కంచనపుత్తూరులో పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కంచన పుత్తూరు గ్రామంలో పారిశుద్ధ్య పనులను పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం బుధవారం చేపట్టారు. గ్రామ సర్పంచ్ స్వప్న గ్రామంలో వీధులలో నీరు ప్రవహించడంతో జెసిబి యంత్రం ద్వారా బురదమయం కొన్న వీధులను మురుగు నీటిని తొలగించి రాకపోకలు కొనసాగించడానికి సౌకర్యం ఏర్పాటు చేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి ఎద్దు ప్రాతిపదికన చర్యలు చేపట్టారు గ్రామ పరిధిలో శానిటేషన్, డ్రైనేజీ లకు సంబంధించిన సమస్యలపై పంచాయతీ అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామ ప్రగతి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి యన్నారు ఇందులో భాగంగా మురుగు కాలువల్లో సిల్ట్ తొలగింపు, రోడ్లపై నీరు నిల్వకుండా గుంతల పూడ్చివేత, మురుగు నీటి గుంతల్లో దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయడం తదితర పనులు చేపడుతున్న మన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం బహిరంగ మల విసర్జన అలవాటు పడ్డారు, బహిరంగ ప్రదేశాల పద్ధతిని మానుకొని ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మాణం కొనసాగించాలని వెల్లడించారు. గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఆటలపోటీలు

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు భవితవిద్యా కేంద్రంలో బుధవారం రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మరియు నిర్వాహకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు సహకారంతో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఆటల పోటీలను నిర్వహించారు. అందరికీ బహుమతులు అందజేశారు. యంపీడివో రాజనేని ట్రస్టు సేవలను అభినందించారు. యంఇవోలు సనత్ కుమార్, రవూఫ్, ట్రస్టు సభ్యులు బాబు, ఉపాధ్యాయులు నాగరాజు, లలిత తదితరులు పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు చేస్తే సహించం: టిడిపి నాయకులు

ఎమ్మెల్యేపై తప్పుడు కథనం ప్రసారం చేసిన ఓ ఛానల్ పై పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.సుబ్బయ్య హెచ్చరించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రజాసేవే పరమార్థంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఐదేళ్లలో భ్రష్టుపట్టిన వ్యవస్థలను ప్రక్షాళన చేస్తూనే నిరంతరం అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని చెప్పారు. అయితే ఓ ఛానల్ నిర్వాహకులు ఎమ్మెల్యేపై తప్పుడు కథనం ప్రసారం చేయడంతోపాటు ఆ కథనంలో కనికట్టు ప్రదర్శించడం చూస్తుంటే వారి నిజాయితీకి అద్దం పడుతోందని ఆరోపించారు. ఆ మేరకు ఆ ఛానల్ పై శ్రీకాళహస్తి పట్టణ ఒకటవ పోలీసు స్టేషన్‌లో బుధవారం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రాజీవ్ నగర్‌లో ఆక్రమణలను తొలగిస్తే పేదల ఇళ్లను బలవంతంగా కూలదోసినట్లు, దళారులకు అడ్డుకట్టవేస్తూ ఆలయ ప్రక్షాళనకు శ్రీకారం చుడితే పారదర్శకత లేనట్లుగా ప్రచారం చేయడం చూస్తుంటే ఆ స్క్రిప్ట్ ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పకనే తెలుస్తోందన్నారు. ఈ ఛానల్‌కు గత ఐదేళ్లపాటు సాగిన అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలు, భూములు, ఇంటి స్థలాల ఆక్రమణల పర్వం కనిపించినట్లు లేదన్నారు. కనిపించినా సర్దుకున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తొలి విడతగా ప్రధానమైన ఓటేరు కాలువలో పూడికతీత, మరమ్మతులకు రూ.50లక్షల నిధులు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. తర్వాత దశలవారీగా అభివృద్ధికి ఇప్పటి వరకు వంద కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చిన ఘనత ఒక్క సుధీర్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. అంతేకాదు ఆలయాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో అనుబంధమైన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను పునఃప్రారంభించడానికి చర్యలు ప్రారంభించి జేఎన్టీయూలో విలీనానికి అనుమతులు తీసుకొచ్చారని తెలిపారు. దళారుల అడ్డకట్ట, ప్రక్షాళన ఫలితం నేడు ఆలయ ఆదాయం గణనీయంగా పెరుగుతూ వస్తోందన్నారు. ఇందుకు గత ఏడాది కార్తీక మాసం కంటే కూడా ఈ ఏడాది కార్తీక మాసంలో మూడింతల ఆదాయం పెరగడం నిదర్శనంగా చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఇటీవల శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు టోల్ ఫ్రీ నెంబర్లు ప్రకటించి రాష్ట్రంలోని 175 మంది శాసనసభ్యులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. పత్రికలన్నా, వార్తా ఛానళ్లు అన్నా తమకు ఎంతో అభిమానం, గౌరవమని అన్నారు. కానీ ఇటువంటి కనికట్టు ప్రదర్శనలు చేస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తే మాత్రం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్బయ్య, గోపినాథ్, ముని రాజ యాదవ్, జయప్రకాష్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు పీపీఈ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-చిత్తూరు: నగరపాలక పరిధిలోని సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు పీపిఈ కిట్లను నగర మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్ లు పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం, నేషనల్ సఫారీ కర్మచారి ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నమస్తే కార్యక్రమంలో భాగంగా బుధవారం చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నగరంలో గుర్తింపు పొందిన సెట్టింగ్ ట్యాంక్ కార్మికులకుపీపీపీ కిట్లు పంపిణీ చేశారు. సందర్భంగా మేయర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్న వారు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం సఫాయి కర్మచారి ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఆయుష్మాన్ భారత్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ విధులు నిర్వహించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందజేసిన పిపీఈ కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో లోకేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వినాయకునికి పంచలోహ కవచం బహుకరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్లులో వెలసిన పొన్నాలమ్మ గుడిలో ఉన్న వినాయక స్వామివారికి డాక్టర్ మేలచూరు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు బుధవారం పంచలోహ కవచాన్ని బహుకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నాలమ్మ గుడి చైర్మన్ పుదూరు లక్ష్మణ్ రెడ్డి, పూజారి జగదీష్ పాల్గొన్నారు.

మైనింగ్ అక్రమాలు పాల్పడే వారిపై చర్యలు చేపట్టాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు పంటా శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర-గూడూరు: గత వైసిపి ప్రభుత్వంలో సైదాపురం మండలంలో అక్రమ మైనింగ్ ద్వారా వేల కోట్ల రూపాయల దోచుకున్న వారికి నేడు టిడిపి ప్రభుత్వం మైనింగ్ అనుమతులు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తుందని మైనింగ్ అక్రమాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పంటా శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో సైదాపురం మండలంలో అక్రమ మైనింగ్ ద్వారా వేల కోట్ల రూపాయలు దోచుకు తిన్నారని పాదయాత్రలో లోకేష్ పర్యటిస్తూ మైనింగ్ అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు మరలా టిడిపి ప్రభుత్వంలో ఆనాడు అక్రమ మైనింగ్ చేసిన వారికే మరల మైనింగ్ అనుమతులు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని దీన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సర్వేపల్లి ఇంచార్జ్ పూల చంద్రశేఖర్, రావూరి బ్రహ్మయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు భోజనం ప్లేట్లు వితరణ

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం గురవరాజు పల్లి ఎస్టీ కాలనీ లోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ఆధ్వర్యంలో బుధవారం భోజనం ప్లేట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ సుధాకర్ గారి ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించానని తెలిపారు. గురవరాజు పల్లి ఎస్టి కాలనీలో గతంలో రాత్రి బడులు నిర్వహించామని అదేవిధంగా తాగునీటి బోరు వేయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవల నోట్ బుక్స్ విద్య సామాగ్రిని పంపిణీ చేశామని ఇంకా ఏదైనా చదువుకు సంబంధించి సహాయం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పాఠశాలకు వచ్చి బాగా చదువుకొని మంచి భవిష్యత్తుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రమీల,శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్త ధరణి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నగరి ప్యాలస్ నుండి తహసీల్దారు కార్యాలయం వరకు హిందువుల శాంతియుత ర్యాలీ

విశాలాంధ్ర-పుంగనూరు: బంగ్లాదేశ్‌లో హిందువులపై ఆరు ఏడు నెలలుగా జరుగుతున్న మారణకాండకు నిరసనగా పుంగనూరులో హిందూ సంఘాలు నిరసనలు చేపట్టాయి. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు బంగ్లాదేశీయులు నిరసనలు మొదలు కావడంతో హిందువులపై విచక్షణా రహితంగా దాడులకు పాల్పడుతున్నారు. ఇది గమనించిన ఇస్కాన్ స్వామీజీ చిన్మోయ్ కృష్ణదాస్ జీ కొంత మంది హిందువులతో ఉద్యమాన్ని ప్రారంభించడంతో స్వామీజీపై దేశద్రోహ కేసు నమోదు చేసి అరెస్టు చేశారని, స్వామీజీని వెంటనే విడుదల చేయాలంటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు ఉద్యమించాలన్నారు. బంగ్లాదేశ్ భారత్ నుంచి సహాయం పొంది ఒక దేశంగా ఎదుగుతున్నది మర్చిపోకూడదన్నారు. తక్షణమే ప్రధానమంత్రి మోడీ స్పందించి దాడులు ఆపే ప్రయత్నం చేయాలి అని హిందూ సమాజం తెలియ జేస్తుందంటున్నారు. బంగ్లాదేశ్ హిందువుల పక్షాన యావత్ ప్రపంచం గళం విప్పాలంటూ నినాదాలతో పట్టణం దద్దరిల్లింది. ఈ ర్యాలీలో హిందువులు భారీగా పాల్గొని ఎన్టీఆర్ సర్కిల్లో మానవహారం చేపట్టి మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు నరసింహులు జనసేన నాయకులు చిన్న రాయల్ హిందూ జాగరణ సమితి సభ్యులు త్రిమూర్తి రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

రక్తదానం సామాజిక బాధ్యత: డాక్టర్ శివ ప్రసాద్

విశాలాంధ్ర-గూడూరు: స్థానిక ఎస్.కే.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ సమన్వయంతో విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.శివప్రసాద్ బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల మనము ఆరోగ్యంగా ఉండటమే కాకుండా రక్తం అవసరమైన వారికి సంజీవని లాంటిదని రక్తదానం చేసిన విద్యార్థులను వారితో పాటు రక్తదానం చేసిన అధ్యాపకులు కోటేశ్వరరావు, విజయ మహేష్, వీర కుమార్ లను అభినందించారు. సుమారు 15 యూనిట్లు రక్తాన్ని విద్యార్థులు డొనేట్ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ బ్లడ్ బ్యాంకు ప్రాంతీయ వైద్యశాల గూడూరు వారు ఎన్.ఎస్.ఎస్ అండ్ రెడ్ రిబ్బన్ క్లబ్ ప్రతినిధులను అభినందిస్తూ సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే.శివప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. విజయ మహేష్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.వీర కుమార్, అధ్యాపకులు కిరణమై డాక్టర్ రూప్సీ, వాణి, లక్ష్మీ హిమబిందు, రవిరాజు, వెంకటేశ్వర్లు, రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

షికారుపాలెంలో చేతబడి కలకలం

విశాలాంధ్ర-పుంగనూరు: పుంగనూరు మండలం షికారి పాలెం గ్రామంలో నివాసాల మధ్యన ఎవరో చేతబడి చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని ఒక వ్యక్తి ఇంటి వద్ద భూమి లోపలకనిపించిన పూజా సామాగ్రి ఇతర బొమ్మలు వస్తువులు గమనించామని గ్రామస్తులు భయంతో ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది గ్రామంలో కొందరు అపరిచిత వ్యక్తులు తిరుగాగుతున్నారని వారి వల్ల పలు రకాలైన సమస్యలు గ్రామంలో ఎదురవుతున్నాయన్నారు. రాత్రివేళలా భయంతో ఎవరో నిద్రపోలేకపోతున్నామని గ్రామస్తులు ఆవేదనతో పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి గ్రామంలో ఉన్న ప్రజలను కాపాడాలని కోరారు.

ప్రశాంతంగా రైల్వే యూనియన్ గుర్తింపు ఎన్నికలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్లో రైల్వే కార్మికుల యూనియన్ గుర్తింపు ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంగ్, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ మధ్య పోటీ జరుగుతుంది. 4, 5 తేదీల్లో ఎన్నికలు కొనసాగనున్నాయి. 360 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. రెండు యూనియన్ నాయకులు విజయం తమదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

దళిత ప్రొఫెసర్‌పై దాడి అమానుషం

- దళిత క్రైస్తవ ముస్లిం మైనార్టీ సంఘాల నేతల డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఎస్వీ యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం హెచ్ ఓ డి దళిత ప్రొఫెసర్ చెంగయ్య పై బజరంగ్ దళ్ అనుబంధ సంఘాల నేతలు, బయట వ్యక్తులు దాడి చేయడం దారుణమని దళిత క్రైస్తవ ముస్లిం సంఘాల నేతలు ఖండించారు. స్థానిక బాలాజీ కాలనీలోని అంబేద్కర్ భవన్లో దళిత క్రైస్తవ ముస్లిం సంఘాల నేతలు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నేత రిటైర్డ్ జడ్జి గుర్రప్ప మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీలో దళిత ప్రొఫెసర్ చెంగయ్య పై బయట వ్యక్తుల వచ్చి దాడి చేయడం దారుణం అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు చదువులు చెప్పే గురువు అన్యమత ప్రచారం చేస్తున్నాడన్న నెపంతో దాడి చేయడం అంతేకాకుండా అతని కారు అద్దాలు పగలగొట్టి బయటకు కాలర్ పట్టుకుని రావడం బాధాకరమన్నారు. తిరుపతిలో ఇలాంటి చరిత్ర ఎప్పుడు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం క్రైస్తవ మత పెద్ద అరుసు మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ చెంగయ్య పై బజరంగ్ దళ్ కొంతమంది రౌడీ మూకలు వచ్చి దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి దాడులను కూటమి ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తుందని తెలియజేశారు. వెంటనే చెంగయ్య పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లిం మైనార్టీ నేత రఫీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లిం క్రైస్తవ దళిత లపై దాడులు చేస్తున్నారని బాధపడ్డారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం అయితే దళిత క్రైస్తవ ముస్లిం నేతలు ప్రజలు ఏకమై తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అనంతరం దళిత నేత దన శేఖర్ మాట్లాడుతూ భారతదేశం అనేది కులమతాలకు అతీతంగా ఉందని మనమంతా భారతీయులమే అన్నారు. చెంగయ్య పై దాడి చేసిన రౌడీ మూకలపై పోలీసులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత క్రైస్తవ ముస్లిం పెద్దలు నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

విశాలాంధ్ర-పుంగనూరు: ప్రొవిజన్ ఎక్సైజ్ శాఖ సిఐ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున పట్టణంలోని కట్టపైన ఎక్సైజ్ దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో తోపుమట్టానికి చెందిన నరసింహులు కర్ణాటక మద్యం విక్రయిస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకొని 48 కర్ణాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. దీనిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు సిఐ సురేష్ రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు సుబ్రహ్మణ్యం గౌడ్ ఢిల్లీ సురేంద్రబాబు వినోద్ బాబు కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దాముకు టిడిపి అండగా ఉంటుంది

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని ఆర్కేవీబి పేట గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరా కాలనీకి చెందిన దామోదరం గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ రుయాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దామోదరం టిడిపి పార్టీకి అండగా ఉండేవారు. అదే గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు నాగభూషణం రెడ్డి, ఢిల్లీ బాబు రెడ్డి, చంగల్ రాయులు, మునిపరామర్శించి, పండ్లు ఆర్థిక సహాయం అందించి, టిడిపి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర-బుచ్చి నాయుడు కండ్రిగ: మండలంలోని కనమనం బేడు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ చింతపూడి విజయ్ భాస్కర్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయ కర్త నూకతోట రాజేష్, సత్యవేడు నియోజకవర్గం జెసిఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్ లు మాజీ సర్పంచ్ మృతదేహం వద్ద నివాళు లర్పించారు. ఈయన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో సర్పంచ్‌గా గ్రామానికి సేవలు అందించారు, గ్రామాభివృద్ధిలో తనవంతు మార్పును ఏర్పాటు చేసుకున్నాడు. గ్రామంలో యువత ఆయన మృతి పట్ల కన్నీరు మున్నీరయ్యారు, అప్పటినుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనేకమైన సేవలు అందించారు. 2009 నుంచి 2024 పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో కృషి చేశారు. వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు, అజయ్ కుమార్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ జి.గురవయ్య, యు.గురునాథం, గ్రామంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందువులపై హింసకు నిరసనగా చిత్తూరులో ర్యాలీ

విశాలాంధ్ర-చిత్తూరు: బంగ్లాదేశ్‌లో ఉన్న హిందువులపై జరుగుతున్న హింసాకాండను నిరసిస్తూ బుధవారం హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో చిత్తూరులో ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను పలువురు తీవ్రంగా ఖండించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు కొనసాగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. బంగ్లాదేశ్‌ను భారతదేశంలో విలీనం చేసుకునే రోజు దగ్గర్లోనే ఉందని తెలిపారు. కార్యక్రమంలో చిట్టిబాబు, కొత్తూరు బాబు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ పై దాడి హేయమైన చర్య

-పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి ఎస్వీయూనివర్శిటీలో ఇంజనీరింగ్ విభాగ ప్రొఫెసర్ సీహెచ్.చెంగయ్యపై దాడి హేయమైన చర్యని శ్రీకాళహస్తి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. చెంగయ్యపై దాడి జరిగి రెండు రోజులు అవుతున్నా బాధ్యులపై ఇంతవరకు చర్యలు తీసుకోక పోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోకుంటే తిరుపతి ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... ఎవరి మతం వారికి గొప్పదన్నారు. దళితుడైన ప్రొఫెసర్ చెంగయ్య తన ఇష్టప్రకారం మరో మతంలోకి ప్రవేశించడం తప్పుగా పరిగణించడం తగదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆయనపై ఆకారణంగా దాడి చేసి కారు అద్దాలు పగులగొట్టి భీభత్సం సృష్టించారన్నారు. ఒక రకంగా చెప్పాలంటే ప్రొఫెసర్ చెంగయ్యపై హత్యాయత్నమే జరిగిందని వారు ఆరోపించారు. అయినా రక్షణ కల్పించాల్సిన పోలీసులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రభుత్వం నుంచి కూడా ఈ ఘటనపై ఎటువంటి ప్రకటన రాకపోవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో అర్థం కాలేదన్నారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే తిరుపతి ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు జీవమణి, అధ్యక్షుడు అంబ్రోస్, రవిశ్యాని, భాస్కర్, మీర్జా సాహెబ్, లాలు, ఇస్మాయిల్, రషీద్ బాయ్, మస్తాన్, జోసఫ్, దేవసేనన్, విజయ్ కుమార్, మణిబాబు, రమేష్, కొండయ్య, శ్యామ్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

దాతృత్వాన్ని చాటుకున్న దొడ్ల కరుణాకరరెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామపంచాయతీ ఉప్పరపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ముని భాస్కర్ కుమార్తె వివాహానికి తుమ్మలగుంట చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్ల కరుణాకర్ రెడ్డి బుధవారం రూ.25 వేలు నగదు, వస్త్రాలు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ముని భాస్కర్ పార్టీకి చేసిన సేవలు కొనియాడాతూ ఇలాంటి వ్యక్తిని కోల్పోవడం పార్టీకి తీరని లోటని ముని భాస్కర్ కుటుంబానికి తుమ్మలగుంట టీడీపీ నాయకులు ఏ ఆపద వచ్చినా మేమంతా వారి కుటుంబ సభ్యులకు తోడుంటామని దొడ్ల కరుణాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పార్లపల్లి భాను కుమార్ రెడ్డి, శేఖర్, నవీన్ రాయల్, అయ్యప్ప, హరి, ఉమాపతి, ముఖేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మగ్గం గుంతల పరిశీలించిన ఏడి డైరెక్టర్

విశాలాంధ్ర-వెంకటగిరి: ఫెంగల్ తుఫాన్ వల్ల వెంకటగిరి ఉన్న చేనేత కార్మికుల మగ్గం గుంటల్లోకి వర్షపు నీరు రావడం జరిగింది. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాలతో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ మరియు వెంకటగిరి టౌన్ అధ్యక్షులు శ్రీరామదాసు గంగాధర్ హ్యాండ్లూమ్ రమేష్‌తో మాట్లాడి వెంకటగిరి చేనేత కార్మికులు తుఫాన్ వల్ల నష్టం జరిగిందని చెప్పడంతో స్వయంగా రమేష్ మరియు బంగారు పేట ఉమామహేశ్వ రరావు, విజయానంద్ కలిసి 1, 2, వార్డులో ఉన్న చేనేత మగ్గం గుంటల్లోకి వచ్చిన వర్షపు నీరు స్వయంగా చూసి వాటిని పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారులో రెండవ వార్డ్ ఇంచార్జ్ దొడ్డి వెంకటరత్నం, సజ్జ వీరయ్య, వార్త మణి, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుండి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-చౌడేపల్లి: ఈనెల 6 నుంచి చౌడేపల్లి మండలంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తహసిల్దార్ హనుమంతు తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 6న ఏ.కొత్తకోట 7న దుర్గ సముద్రం వదిన చారాల 11న శెట్టిపేట 12న పందిళ్ళపల్లి 13న చౌడేపల్లి 17న పెద్దమ్మవారిపల్లి 18న కొండా మరి వెంగళపల్లి 19న ఆమెను గుంట 20న దిగువపల్లి 21న కాగితి 24న కాటిపేరి 26న లబ్బికం 27న పుధిపట్ల 28 చింతమాకులపల్లి 30న పెద్ద ఎల్లుకుంట్ల రెవెన్యూ గ్రామాలలో ఆయా సచివాలయాల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించబడును అన్నారు ప్రజలు తమ సమస్యలను సదస్సులలో పరిష్కరించుకోవచ్చునని ఆయన వివరించారు. సమావేశంలో ఆర్ఐ భారతి పాల్గొన్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి నియోజక వర్గం బాలయా పల్లి మండలం లోని భవిత పాఠశాలలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులగా కే.వెంకటేశ్వర్లు, బి.ప్రదీప్ డి.లక్ష్మి, పి.లలిత జె.వాసవి, శోభ రాణి తల్లి దండ్రులు పాల్గొనడం జరిగింది. వైకల్యంను ఎలా అధిగ మించాలో వివరించడం జరిగింది. తదుపరి పిల్లలకి పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది.

ఆర్టీసీ కార్మికులకు అధికారులు న్యాయం చేయాలి

- ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం ఆర్టిసి డిపోలో ఉన్న ఆన్ కాల్ డ్రైవర్స్, అద్దె బస్సు డ్రైవర్స్, అవుట్సోర్సింగ్ కార్మికుల సమావేశం కుప్పం ఏపీపిడిటి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే.బలరాం అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐటియుసి చిత్తూరు జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ నాగరాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉన్నప్పటికీ జిల్లా వ్యాప్తంగా అన్ని ఆర్టీసీ డిపోల్లో ఉన్నటువంటి ఆన్ కాల్ డ్రైవర్లు, అద్దె బస్సు డ్రైవర్లకు వేతనాల్లో తీరని అన్యాయం జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. పర్మినెంట్ డ్రైవర్లకు సమానంగా బస్సు నడుపుతున్న ఆన్ కాల్ డ్రైవర్లకు అద్దె బస్సు డ్రైవర్లకు ఎలాంటి సదుపాయాలు లేకపోవడం అన్యాయం అన్నారు. ఆర్టీసీ బస్సులో వివిధ క్యాటగిరీలకు వివిధ రకాల పాసులు ఇస్తూ రాయితీలు పొందుతున్నారని కానీ ప్రతిరోజు ప్రయాణికులను వారి గమ్యానికి సురక్షితంగా చేరవేస్తూ ప్రజా సేవ చేస్తున్న ఆన్ కాల్ డ్రైవర్లకు గుర్తింపు కార్డు ఇవ్వక పోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్ కాల్ డ్రైవర్లకు పక్క రాష్ట్రాల్లోనీ వేతనాలకు మన రాష్ట్రంలోని వేతనాలకు తేడాగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్మినెంట్ డ్రైవర్లకు సమానంగా ఆన్ కాల్ డ్రైవర్లకు అద్దె బస్సు డ్రైవర్లకు అన్ని రాయితీలు కల్పించాలని సంబంధిత మేనేజ్మెంట్ ను డిమాండ్ చేశారు. దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి.దామోదరం మాట్లాడుతూ ఆన్ కాల్ డ్రైవర్లు, అద్దె బస్సు డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వేతనాల పెంపు కోసం ఐక్యంగా ఉంటూ పోరాటాలతో సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఏపీపీడిటి ఎంప్లాయిస్ యూనియన్ చిత్తూరు జిల్లా కార్యదర్శి కె.బలరాం, కుప్పం డిపో అధ్యక్షులు చంగల్ రాయప్ప, డిపో కార్యదర్శి కరుణాకరన్, విశ్వనాథం, మురళీధర్, ఆన్ కాల్ డ్రైవర్లు అద్దె బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులచే పంట నష్టం పరిశీలన

విశాలాంధ్ర-చౌడేపల్లి: ఇటీవల కురిసిన తుఫాన్ వల్ల నష్టపోయిన వారి పంట పొలాలను వ్యవసాయ అధికారులు పర్యవేక్షించారు పుంగనూరు వ్యవసాయ శాఖ ఏడిఏ శివకుమార్ మండల వ్యవసాయ శాఖ అధికారి జ్యోతిలు పరిశీలించారు మండలంలోని పెద్ద కొండా మరి చారాల చింతమాకులపల్లి పంచాయతీ గ్రామాల్లో వ్యవసాయ పొలాలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

విశాలాంధ్ర-గూడూరు: ఉపాధి హామీ పథకం కింద పనులు నత్తనడకగా సాగుతున్నాయని వాటిని వేగవంతంగా జరిగేలా ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేయాలని విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తిరుపతి జిల్లా డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్ హెచ్చరించారు. గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బందితో పిడి సమావేశం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బందితో తిరుపతి జిల్లా డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్ సమావేశం నిర్వహించారు. పంచాయతీల వారీగా జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిడి శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద చిన్న చిన్న పనులు కూడా నెలలు తరబడి జరుగుతున్నాయని వాటిని వేగవంతం చేయాలని ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ఫీల్డ్ సిబ్బంది సక్రమంగా పనిచేయడం లేదని వారిపై చర్యలు తప్పవని తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘంటసాలకు ఘన నివాళి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఘంటసాల గానకళాపీఠం ఆధ్వర్యంలో మధుర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల 103వ జయంతి సందర్భంగా ఘన నివాళి సమర్పించారు. బుధవారం ఉదయం వివి మహల్ సర్కిల్ లోని ఘంటసాల విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వరాంజలి సమర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ,రష్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, బిజెపి నాయకులు పి.నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు వారికి మాత్రమే సొంతమైన పద్యానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చిన ఘనత ఘంటసాలకు దక్కుతుందని చెప్పారు. అలాగే ఘంటసాల ఆలపించిన సినీ గేయాలు, లలిత గీతాలు తెలుగుజాతి ఉన్నంతవరకు అందరి హృదయాల్లో సుస్థిరంగా నిలిచి ఉంటుందని పేర్కొన్నారు. ఘంటసాల గానకళా పీఠం అధ్యక్షుడు, టిటిడి ఏఈ మల్లం విజయ్ కుమార్ రెడ్డి,టీటీడీ జేఏసీ సభ్యులు సూపరింటెండెంట్ మునిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉపేంద్ర నాయుడు, పురుషోత్తం రెడ్డి నారాయణ రెడ్డి, సీనియర్ గాయకుడు సోము ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

అంగవైకల్యం ఉన్న వారిని ప్రోత్సహించడమే అందరి కర్తవ్యం

విశాలాంధ్ర-సత్యవేడు: సమాజాభివృద్ధిలో అంగవైకల్యం ఉన్న వారిని ప్రోత్సహించడమే అందరి కర్తవ్యం అని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. బుధ వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈఓ రవి అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ అంగవికలాంగులను ప్రోత్సహించడం ప్రభుత్వ బాధ్యతే కాదు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వైకల్యం ఉన్న వ్యక్తుల హక్కులను ప్రోత్సహించడానికె వికలాంగుల దినోత్సవం జరుపుకుంటున్నట్టు చెప్పారు. ఇందుకు అనుగుణంగా వికలాంగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు గుర్తు చేశారు. ఎంఈఓ రవి మాట్లాడుతూ అంగ వికలాంగుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా భవితను ఏర్పాటు చేసింది అన్నారు. ఇదేగాక సాధారణ విద్యార్థులతో పాటు దివ్యాంగులను స్కూల్లో అడ్మిట్ చేయడం వల్ల వారికి కూడా విద్యాబోధన కొనసాగుతుందన్నారు. దీంతోపాటు శారీరక అంగవైకల్యం ఉన్నవారికి ప్రతి సోమవారం వైద్యుల ద్వారా ఫిజియో థెరపీ చికిత్స అందిస్తున్నట్టు ఆయన చెప్పారు. మండలంలో 120 మంది అంగ వికలాంగులు ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు. తదనంతరం అంగ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని పలువురు దివ్యాంగులకు ఎంపీడీవో చంద్రశేఖర్ స్థానిక ఎంఈఓ రవి బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ2 ఉష, ఐఈఆర్టిలు దివ్యకుమారి, వెంకటరత్నం, పలువురు వికలాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాటుసారా స్వాధీనం.. ఒకరు అరెస్టు

విశాలాంధ్ర-కార్వేటినగరం: వెదురుకుప్పం మండలం బొమ్మయ్యపల్లి గ్రామంలో దాడులు నిర్వహించి 11 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎన్ఫోర్స్మెంట్ సీ.ఐ జవహార్బాబు అన్నారు. బుధవారం కార్వేటినగరం ఎక్సైజ్ కార్యాలయంలో నిందితుడ్ని అరెస్టు చూపించారు. ఈ సందర్భంగా సీ.ఐ జవహార్ బాబు మాట్లాడుతూ చిత్తూరు డివిజన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్ఫోర్సుమెంట్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసాచారి ఆదేశాల మేరకు బొమ్మయ్యపల్లి గ్రామంలో మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నట్లు అందిన రహస్య చమాచార మేరకు దాడులు నిర్వహించడంతో అదే గ్రామానికి చెందిన మునికృష్ణయ్య కుమారుడు కే.చరణ్ రాజ్ ఇంటిలో అమ్మకానికి సిద్ధం చేసి ఉంచిన 11 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని అతనిని రిమాండుకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా గ్రామాల్లో ఎక్కడైనా నాటు సారా తయారీలు, అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ దాడుల్లో ఎస్.ఐ పృధీవిరాజ్, హెడ్కానిస్టేబుల్ మునిసుందరం, సిబ్బంది దేవప్రశాద్. రాజేష్, డిల్లీబాబు, హేమాద్రి, పలువురు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సీడీపీవో

విశాలాంధ్ర-వి.కోట: మండల పరిధిలోని కె. నక్కనపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం బైరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపీవో యు.అరుణశ్రీ పరిశీలించారు. ఇటీవల విశాలాంధ్ర పత్రికలో ప్రచురితమైన అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం ఎప్పుడు అనే వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. కాగా ఈ విషయమై సిడిపీవో నక్కనపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పిల్లల తల్లులతో మాట్లాడారు. నక్కనపల్లి గ్రామానికి కొత్తగా భవనం మంజూరు కాలేదని స్థలం ఎవరైనా చూపితే కొత్తభవనం నిర్మించేందుకు ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడనున్నట్లు తెలిపారు. అంత వరకు అంగన్వాడీ భవనం పక్కనే ఉన్న ఉన్నత పాఠశాలలో పిల్లలకు చదువు చెప్పడంతో పాటు ఆహారం కూడా అక్కడే అందజేసే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రం నిర్వహణ జరుగుతున్న భవనంలో పిల్లలకు వంటచేసేందుకు వాడుకునేలా ఉపయోగించుకుంటామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

హార్టికల్చర్ హబ్‌లో కొనసాగుతున్న శిక్షణ

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం నందు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో భాగంగా ఇండో-ఇజ్రాయిల్ కూరగాయల అంటు కట్టు విధానం మరియు సాగు విధానంలో గురించి 12 రాష్ట్రాలకు చెందిన 35 మంది అధికారులు శిక్షణ కార్యక్రమం రెండవ రోజు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. మొదటిగా శ్రీకృష్ణ కిషోర్ అంటుకట్టు విధానము మరియు ఉపయోగాలు గురించి వివరించడం జరిగినది తర్వాత అందరూ అధికారులతో దాదాపు రెండు గంటలకు పైగా గ్రాఫ్టింగ్ విధానంపై ప్రయోగాత్మకంగా వారు గ్రాఫ్టింగ్ చేసి విధానం పై అవగాహన అనంతరం శాంతిపురం మండలం కోనేరు కుప్పం గ్రామంకు చెందిన శ్రీ విశ్వనాథ రెడ్డి చెందిన పంట పొలం లో అంట కట్టిన వంగ మొక్కల సాగు తోటను పరిశీలించినారు. గంగవరం మండలం గుండ్రాజు పల్లి గ్రామానికి చెందిన గ్రీన్ ఆర్బిట్ ఫార్మ్స్ కు సంబంధించి శ్రీనివాసులు చెందిన నేల రహిత సాగుకు చెందిన వాటిని పరిశీలించడం జరిగినది అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమము లో ఇండో ఇజ్రాయిల్ ఎంబస్సి న్యూ ఢిల్లీ,అగ్రికల్చర్ అటాచి (ప్రతినిధి) ఉరీ రూబీన్ స్టీన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ బ్రహ్మదేవ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి జిల్లా ఏపీఎంఐపి అధికారి బాలసుబ్రమణ్యం, హార్టికల్చర్ ఏడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేలూరు మురళీకృష్ణారెడ్డిని పరామర్శించిన నానాజీ

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండలంలోని శిరసనంబేడు గ్రామం నందు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా పెంచలకోన దేవస్థానం మాజీ అధ్యక్షులు శ్రీ తానంకి. నానాజీ, దొరవారి సత్రం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జక్కరయ్యలు మురళి రెడ్డి స్వగ్రామంలో వారి ఇంటి వద్ద ఆయన ను కలిసి విచారించి వారి తండ్రి ఆత్మకు శాంతి చేకూరాలని వారికి కుటుంబ సభ్యులు మనో ధైర్యాన్ని కలగజేయాలని ఆ దేవుని ప్రార్థించినట్టు తెలియజేశారు.

మినిలారీ బోల్తా.. ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం సమీపంలోని ఓవర్ బ్రిడ్జి సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి మినీ లారీ అదుపు తప్పి బోల్తా పడింది. స్థానికుల వివరాలు మేరకు నాయుడుపేట నుండి సూళ్లురుపేట వైపు వెళ్లుతున్న మిని లారీ అదుపు తప్పి దొవిసత్రం సమీపంలోని ఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో మిని లారీ బోల్తా పడింది. లారీ డ్రైవర్ సుబ్రమణ్యంకు గాయాలు తగిలాయి. ఈ సుబ్రమణ్యంను చికిత్స నిమిత్తం సూళ్లురుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొలాలను పరిశీలించిన తిరుపతి శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: గత వారం రోజులుగా ఫెంగల్ తుఫానుతో నష్టపోయిన పిచ్చాటూరు మండలం మరియు కేవీబీపురం మండలం రైతుల పొలాలను తిరుపతి శాస్త్రవేత్తలు స్వయాన వెళ్లి పరిశీలించారు. వారికి వాటి యొక్క నష్ట పరిహారములను ప్రభుత్వం ద్వారా అందిస్తామని అలాగే ఒకవేళ నష్ట శాతాన్ని బట్టి మళ్లీ వ్యవసాయాన్ని అభివృద్ధి పరుచుకోవచ్చని వాటి యొక్క సూచనలను తెలిపారు. అనగా గత వారం రోజులుగా కురిసిన వర్షం వలన నిండా మునిగిన కూడా కొన్ని పంటలు బ్రతకవచ్చు వాటిని కాపాడుకోవచ్చు అనగా పొలాల నుండి నీటిని బయటికి పంపించ వలసి ఉన్నది అని తిరుపతి శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జి రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం చెందిన డాక్టర్ ప్రతిమ డాక్టర్ ఎన్వి సరళ డాక్టర్ కె దేవకి డాక్టర్ హేమలత మరియు పిచ్చాటూరు మండల ఏవో సంజీవరెడ్డి సిబ్బందులు పాల్గొన్నారు.

విశ్వసనీయత పెంచుతున్న టాటా మోటార్స్ ట్రక్కులు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: వినియోగదారుల విశ్వాసనీయతను టాటా మోటార్స్ ట్రక్కులు మరింత పెంచుతున్నాయని టాటా మోటార్స్ ట్రక్స్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ రాజేష్ కౌల్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెద్ద ఎత్తున పెట్టుబడులు, ప్రాజెక్టులు కీలక పరిశ్రమలకు ఉత్పాదక శక్తి కేంద్రంగా మారడంతో ఆంధ్ర ప్రదేశ్ గణనీయమైన మౌలిక సదుపాయాల వృద్ధిని సాధిస్తోంది. ఈ వేగవంతమైన విస్తరణ నిర్మాణం, మైనింగ్, లాజిస్టిక్స్ కార్యకలాపాలలో పెరుగుదల ద్వారా గుర్తించబడింది. ఈ రంగాలు కార్గో, నిర్మాణ సామగ్రి మొదలైన వాటి తిరుగులేని మొబిలిటీకి మద్దతు ఇవ్వడానికి నమ్మకమైన హెవీ-డ్యూటీ ట్రక్కులను డిమాండ్ చేస్తాయన్నారు. టాటా మోటార్స్ రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పాటునందించ డంలో హెవీ-డ్యూటీ టిప్పర్లు, ట్రక్కులు, ట్రాక్టర్ల సమగ్ర శ్రేణితో విభిన్న మొబిలిటీ అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది. టాటా మోటార్స్ తన ఫ్లాగ్‌షిప్ ప్రైమా ప్లాట్‌ఫామ్‌లో విస్తృత శ్రేణి పరిష్కారాలను అందిస్తుంది. అధిక ఉత్పాదకత, ప్రీమియం, ఎర్గోనామిక్ క్యాబిన్ల కోసం నిర్మించబడింది. ఎక్కువ గంటలు కూడా అలసట లేకుండా డ్రైవింగ్ చేసేలా ఉత్తమ ఫీచర్లను అంది స్తుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు మరింత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డిఆర్డిఏపీడీగా శ్రీదేవి

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్‌గా శ్రీదేవి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బీసీ కార్పొరేషన్ ఈడీగా ఉన్న శ్రీదేవిని డిఆర్డిఏ ఇన్చార్జి పిడిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆమె బుధవారం చిత్తూరులోని డిఆర్డిఏ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు డిఆర్‌డిఏ అధికారులు సిబ్బంది పిడిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

6 నుంచి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-తడ: మండలంలోని గ్రామాలలో గల భూ సమస్యల పరిష్కారానికి ఈనెల డిసెంబర్ 6 తేదీ నుంచి జరిగే రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శరత్ బాబు పిలుపు ఇచ్చారు. ఈ సదస్సులను గ్రామ రెవిన్యూ పరిధిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 6 తేదీ అక్కంపేట 7వ తేది మాంబట్టు, 10వ తేది గ్రద్దగుంట,11 వ తేదీ కారూరూ, 12వ తేది వెండ్లూరుపాడు, 13వ తేదీ తడ కండ్రిగ, 17వ తేదీ పల్లిపాలెం, వెలగలవాగు, 18వ తేది గొల్లలమలువు, 19వ తేది కారిజాత, 20వ తేదీ వాటంబేడు, 21 కాదలూరు, 24న వెనాడు, 26వ తేదీ పులివేంద్ర, 27న తోపుకండ్రిగ, దేవునికండ్రిగ లలో, 28వ తేదీ కొండూరు, 31న తడ, 2వ తేదీన అండగుండాల, 3వ తేది పూడి, 4న బీవీపాలెం, పెరియవేడు, 7వ తేది రామాపురం, పన్నంగాడు, 8వ తేది ఇరక్కం దీవిలో ఈ రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రామచంద్రాపురం: మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆర్జెడి శామ్యూల్ ఆదేశించారు. బుధవారం కెకెవీ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భాస్కర్ ను మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ సంబంధించిన ఏర్పాట్లపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్‌లో విద్యార్థుల ప్రగతిని వివరించాలన్నారు. అలాగే ఈనెల 9 నుంచి 19 వరకు నిర్వహించనున్న సమ్మేటివ్ అసెస్మెంట్ -1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాకాల పట్టణంలో పట్టపగలే చోరీ

విశాలాంధ్ర-పాకాల: పాకాల పట్టణంలో బుధవారం పట్టపగలే చోరీ జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక పట్టణంలోని రామానాయుడు కాలనీలో నివసిస్తున్న శంకర నాయుడు అనే వ్యక్తి ఇంటికి ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి మీకు ఉచిత గ్యాస్ సిలిండర్ వచ్చిందని తీసుకోవాలని తెలిపాడు. దీంతో శంకర్ నాయుడు గ్యాస్ పుస్తకం మరియు బీరువాలో ఉన్న డబ్బును తీసుకొని గ్యాస్ సిలిండర్ ఆటో కోసం వెల్లగా అంతలో గుర్తుతెలియని వ్యక్తి బీరువాలో ఉన్న సుమారు 100 గ్రాములు బరువు గల నల్లపూసల దండ, రెండు బంగారు గాజులు, ఒక మైనర్ చైను, వెండి చేతి బ్రాస్లెట్ దొంగిలించుకుని పరారయ్యాడు. జరిగిన మోసాన్ని గుర్తించిన బాధితుడు పాకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కాగా సుమారు 15 రోజుల క్రితం పట్టణంలోని భారతం మిట్టలో వృద్ధురాలి కి మత్తుమందు స్ప్రే చేసి మెడలో బంగారు చైను లాక్కెళ్లారు. పట్టపగలే ఈ విధంగా పట్టణంలో వరుసగా చోరీలు జరుగుతుండడంతో పట్టణ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

రెవెన్యూ సదస్సులు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-చిల్లకూరు: రాష్ట్ర ప్రభుత్వం, సిసిఎల్ ఏ ఆదేశాల మేరకు డిసెంబర్ 6 వతేదీ నుంచి జనవరి 8, 2025 వరకు రెవెన్యూ గ్రామాలలో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సు గ్రామసభలను విజయవంతం చేయాలని విఆర్ వోలతో బుధవారం తాహసీల్దారు కార్యాలయంలో జరిగిన సమావేశంలో సూచించారు. గ్రామ పంచాయతీ లోని భూసమస్యల కు సంబంధించిన అర్జీలను ఫిర్యాదుదారులనుండి స్వయంగా తానే స్వీకరించడం జరుగుతుంది అని తెలిపారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ పూర్ణ చంద్, మండలసర్వేయర్ మల్లికార్జునరావు, అయా గ్రామాల సర్వేయర్లు అందరూ హాజరుకానున్నారు. గ్రామసభల నిర్వహణ, సమస్యల పరిష్కారానికి తగు సూచనలు మరియు సలహాలతో దిశ నిర్దేశించారు.

మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండలంలోని మోతురంగనపల్లి గ్రామానికి చెందిన గజేంద్రన్ నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు వీరి కుటుంబాన్ని యాదవ అఖిల భారతీయ మహాసభ చిత్తూర్ యాదవ సంఘం బుధవారం నాడు మృతుని కుటుంబాన్ని పరామర్శించి పిల్లల భవిష్యత్తు కోసం 61000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరి కుటుంబానికి భారతీయ యాదవ మహా సభ సంఘం తరపున అన్ని విధాల ఆదుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కవిత సురేష్ యాదవ్ జిల్లా యాదవ సాధికారిక సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్ హరీష్ యాదవ్ యాదవ్ కృష్ణ యాదవ్ మనీ యాదవ్ రాజులు యాదవ్ పయనీ యాదవ్ గోపి యాదవ్ గురుమూర్తి యాదవ్ అశోక్ యాదవ్ కృష్ణమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అమర్నాథ్‌కు అంగన్వాడీల వినతి

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేర్ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద విశ్రాంతి భవనముతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ బుధవారం పలమనేర్ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి ఫోరం, పర్, అంగనవాడి వర్కర్స్ అండ్ మినీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సరస్వతి మాట్లాడుతూ పలమనేర్ ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో సమావేశాలు నిర్వహించుకోవడానికి, ఒక హాలు అందులో లెట్రిన్, బాత్రూం, నీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డికి కు వివరించారు. కార్యాలయం ప్రారంభం నుండి ఇప్పటివరకు అక్కడ సమావేశాలు నిర్వహించాలన్నా భవనము లేక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న చెట్లు కింద జరుపు కుంటున్నామని ఆవేదనతో తెలిపారు. కార్యాలయంలో రిపోర్టులు ఇవ్వాలన్నా అక్కడికి వెళ్లి మండుటెండలో నిలబడి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉందని అక్కడ కూర్చోవడానికి ఎలాంటి సౌకర్యం లేదని వివరించారు. ఎండాకాలం వర్షాకాలంలో సైతం అతి కష్టం మీద సమావేశాలు జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిలకమ్మ,విజయమ్మ, మమత, లత, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఇస్రో అధికారులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అధికారులు దర్శించుకున్నారు. శ్రీహరికోట సమీపంలోని షార్ కేంద్రంగా ప్రయోగించనున్న పీఎస్ఎల్వీ-సీ59 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావాలని వారు ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను వేడుకున్నారు. అంతకుమునుపు ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారిలో ఇస్రో అధికారులు యశోద, యం.ఎస్. గుప్తా తదితరులు ఉన్నారు.

శివయ్య సేవలో ఎంపీ సతీష్ చంద్ర మిశ్రా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వరస్వామిని బుధవారం రాజ్యసభ సభ్యులు సతీష్ చంద్ర మిశ్రా కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.84కోట్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,84,12,907లు వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో బుధవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు 106 గ్రాముల బంగారం, 466.1కిలోల వెండి, 121నోట్లు విదేశీ కరెన్సీ వచ్చింది. గత నెల 6వ తేదీ నుంచి 29రోజుల వ్యవధిలో ఈ ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ఎమ్మెల్యే చొరవతో రోడ్డు సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చొరవతో బుధవారం రోడ్డు సమస్య పరిష్కారమైంది. శ్రీకాళహస్తి-పిచ్చాటూరు రహ దారిలో బంగారమ్మకాలనీలో నాగాలమ్మపుట్ట సమీపంలో వర్షానికి రోడ్డు బాగా దెబ్బ తింది. ఇక్కడ రోడ్డుకు చాలా ఎక్కువగా గుంతలు ఏర్పడటంతో తరచూ ప్రమాదాలు జరుగుతుండేవి. ఈ సమస్య గురించి స్థానికులు కొందరు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించారు. ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని రోడ్లు, భవనాలు శాఖ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్లు, భవనాలు శాఖ అధికారులు ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరిం చారు. దీంతో స్థానికులు ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు.

పాకాల పట్టణంలో టిడిపి , వైసిపి ఘర్షణ

- పుష్ప -2 విడుదల సందర్భంగా వైసిపి నాయకులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ కారణంగా గొడవ

పాకాల పట్టణంలో ఉద్రిక్త వాతావరణం - భారీగా మోహరించిన పోలీసులు

విశాలాంధ్ర -పాకాల : స్థానిక పట్టణంలో బుధవారం మధ్యాహ్నం టిడిపి వైసిపి నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పట్టణంలోని రామకృష్ణ డీలక్స్ థియేటర్లో అల్లు అర్జున్ నటించిన పుష్ప - 2 చిత్రం విడుదల సందర్భంగా అభిమానులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు అల్లు అర్జున్ బొమ్మతోపాటు మంచి చేసి మోసపోయిన ఎమ్మెల్యే తాలూకా అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీనికి కొంతమంది టీడీపీ నాయకులు అభ్యంతరం తెలుపుతూ ఆ ఫ్లెక్సీని తొలగిం చాలని చెప్పగా అందుకు వైసిపి నాయకులు ససేమీరా అనడంతో టిడిపి నాయకులు ఫ్లెక్సీ ని చింపే ప్రయత్నం చేశారు దీంతో గొడవ ప్రారంభమైంది. ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో ముగ్గురు టిడిపి నాయకులకు గాయాల య్యాయి. దీంతో పాకాల పట్టణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గొడవ సమా‌ారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. తిరుపతి డిఎస్పి ప్రసాద్ పర్యవేక్షణలో, రూరల్ సీఐ చిన్న గోవిందు, భాకరాపేట సిఐ ఇమ్రాన్ ఖాన్ , చంద్రగిరి సీఐ సుబ్బిరామిరెడ్డి లతో పాటు భారీగా పోలీసుల ను మోహరించారు. ఈ సంఘటనపై టిడిపి నాయకులు పాకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

తిరుమలలో టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలోని వరాహస్వామి విశ్రాంతి భవనం వద్ద ఉన్న దుకాణాలు, హాకర్ లైసెన్సులను టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైసెన్సులను పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. దుకాణదారులు తమకు కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు చేసుకోవాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమణలు చేసి భక్తులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎస్టేట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఫ్రీ హోల్డ్ భూముల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

తహశీల్దార్లకు జెసి ఆదేశం

విశాలాంధ్ర -చిత్తూరు : ఫ్రీ హోల్డ్ రిజిస్టర్డ్ భూములకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తహశీల్దార్లు క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత వెబ్ సైటు నందు అప్ లోడ్ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి తహశీల్దార్ లను ఆదేశించారు.బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరం నందు అన్ని మండలాల తహసీల్దార్ల లతో జిల్లా జాయింట్ కలెక్టర్ రెవెన్యూ సంబంధిత అంశాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1.50 లక్షల ఎకరాలు ఫ్రీ హోల్డ్ కింద ఉండగా ఇందులో 2,561 ఎకరాలు ఫ్రీ హోల్డ్ లో రిజిష్టర్ కాబడినదని, ఇందులో 1,344 ఎకరాలు డీవియేషన్ కాబడినదని, 1217 ఎకరాలు చట్ట ప్రకారం కలదని తెలిపారు. ఫ్రీ హోల్డ్ రిజిస్టర్డ్ భూములకు సంబంధించి మండలాల వారీగా ప్రతి తహశీల్దార్ కు అందిన సమాచారం మేరకు మరొకమారు సర్వే నెంబర్, విస్తీర్ణం, హక్కుదారుని పేరు సంబంధిత వివరాలను క్షేత్ర స్థాయిలో పూర్తిగా పరిశీలించిన అనంతరం సంబంధిత వెబ్ సైటు నందు అప్ లోడ్ చేయాలని తహశీల్దార్ లు ఈ అంశానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలన్నారు.

కుప్పం తలరాతను మార్చనున్న సీఎం చంద్రబాబు

-ప్రభుత్వ విప్ డా. కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర - కుప్పం : రానున్న ఐదు సంవత్సరాలలో కుప్పం నియోజకవర్గ తలరాతను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చనున్నారని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం శాంతిపురం మండలం అబకలదొడ్డి గ్రామంలో కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా దర్బార్ మన పంచాయతీ వద్దకు-మన ముఖ్యమంత్రి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... కుప్పం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం అభినందించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రైతులు, విద్యార్థులు, ప్రజల తల రాతలు మార్చేలా కుప్పం అభివృద్ధి ఉంటుందన్నారు. అనంతరం స్థానిక ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించి తక్షణ పరిష్కారానికి చొరవ తీసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి శాంతిపురం మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు, సత్యేంద్ర శేఖర్, జనసేన సమన్వయకర్త డాక్టర్. బి.వి నరేష్, అధికారులు, టిడిపి నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.